(This question paper contains 2 printed pages)

Roll No.

Sl. No of Question Paper: 5189

Unique Paper Code: 208164

E

Name of the Paper: Functional Grammar and Language Skills

Name of the Course: B. A. (Prog.) Telugu A

Semester: I

Duration : 3 Hours

Maximum Marks : 75

Instructions for the Candidates: Write your Roll No. on the top immediately on receipt of this Question Paper.

## SECTION -A

1. ప్రత్యయములు ఎన్ని విధాలుగా ఉన్నాయో సోదాహరణంగా వివరించండి.

లేదా

తెలుగులో లింగప్రణాళికను గూర్చి రాయండి. 15

2. వాక్యము ఎన్ని తీరులుగా ఉన్నదో తెలియజేయండి.

లేదా

నామవాచకము ఎన్ని రీతులలో ఉన్నదో ఉదాహరణలతో పేర్కొనండి. 10

3. ఈ క్రింది వాటిలో *మూడింటిని* గూర్చి రాయండి:

(i) షష్ఠీ విభక్తి (iv) సకర్మక క్రియ

(ii) అవ్యయము (v) నిత్య బహువచనము

(iii) ప్రథమ పురుషము (vi) క్రియా విశేషణము 3X5=15

## SECTION –B

4. వరదల వల్ల ప్రజలకు కలిగిన ఇక్కట్లను వివరిస్తూ రాష్ట్ర మంత్రిగారికి లేఖను రాయండి.

లేదా

కళాశాలలో మీ మొదటి రోజు అనుభవాలను గురించి మీ మిత్రునికి లేఖను రాయండి. 10

5. ఈ క్రింది జాతీయాలు, సామెతల్లో *రెండింటిని* వివరించండి:

(i) కొడుకు ముద్దు కోడలు మొద్దు

(ii) గొళ్ళెం లేని తలుపు కళ్ళెం లేని గుర్రం

(iii) పప్పులో కాలు వేయటం

(iv) పాము పగ 2X2½=5

P.T.O

6. ఈ క్రింది పారిభాషిక పదాలలో *రెండింటిని* వివరించండి:

(i) శతకము

(ii) ఛందస్సు

(iii) పురాణము

(iv) ప్రబంధము

2X2½=5

7. ఈ క్రిందిలఘుప్రస్తావికను చదివి, ప్రశ్నలకు సమాధానాలు రాయండి:

భారతదేశం ఎన్నో పుణ్యనదులకు నిలయం. మన దేశంలో నదులను దైవతాలుగా ప్రస్తావిస్తారు. సరస్వతీ నది సర్వోత్తమమైన నదీదేవత. మానవుడికి ప్రకృతి ప్రసాదించిన అనేక వరాలలో నదులు అతి ముఖ్యమైనవి. పర్వతాలపై, కొండలపై కురిసిన వర్షపునీరు ఏరులుగా ప్రవహించి, పెద్ద సెలయేరుగా మారతాయి. సెలయేళ్ళన్నీ కలిసి నదులుగా ప్రవహిస్తాయి. నదులన్నీ చివరకు సముద్రంలో కలుస్తాయి. నదులలోని నీరు ప్రాణులకు త్రాగడానికి ఉపయోగపడుతుంది. నదీజలాలు పాడిపంటలకు, వృక్షాలకు, పశుపక్ష్యాదులకు దాహం తీర్చడానికి ఉపకరిస్తాయి. నదులు ప్రవహించేటప్పుడు కొట్టుకు వచ్చే ఒండ్రుమట్టి వల్ల సారవంతమైన డెల్టాలు ఏర్పడుతాయి. డెల్టాభూముల్లో మంచి పంటలు పండుతాయి. మన దేశంలో హిమాలయాల్లో గంగా, సింధు, బ్రహ్మపుత్ర వంటి పెద్ద నదులు పుట్టాయి. ఈ నదులలో నీరు వర్షాకాలంలో ఉవ్వెత్తున ప్రవహించి వరదలు వచ్చి ఊళ్ళను ముంచి వేస్తున్నాయి. కొన్ని నదులు నీరులేక ఎండిపోతున్నాయి. ఈ సమస్యను నివారించాలంటే దేశంలోని నదులన్నిటినీ అనుసంధానం చేయాలనే ప్రతిపాదన ఉంది. నదులను అనుసంధానం చేస్తే మనదేశంలో త్రాగునీరు, సాగునీరు, విద్యుత్తు కొరతలు నివారింపబడతాయి. నదీజలాల తగవులన్నీ సమసిపోతాయి. నదీజలాల్లో మనం కేవలం పదిశాతం మాత్రమే వినియోగించుకోగల్గుతున్నాము. మిగిలిన నీరంతా వృథాగా సముద్రం పాలవుతోంది. ఈ సమస్యకు పరిష్కారం ఆలోచించాలి.

ప్రశ్నలు:

(i) డెల్టాలు ఎలా ఏర్పడుతాయి?

(ii) నదిజలాల ఉపయోగం ఏమిటి?

(iii) భారతదేశంలో నదుల ప్రాశస్త్యం ఏమిటి?

(iv) నదుల అనుసంధానం చేయాల్సిన అవసరం ఏమిటి?

(v) పై అంశానికి ఒక మంచి శీర్షిక సూచించండి.

3X5=15